జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, ఫిబ్రవరి 17, 2026 పేజీలు: 4







## వైభవంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు



4లో






# ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్న యెన్నం..

-కార్పొరేషన్ కుర్చీలకు క్లైమాక్స్!
- మేయర్‌గా గుమ్మల్ మమత, డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక
- రాజకీయ లెక్కల మేళవింపు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి బ్యూరో):** ఎన్నో ఊహాగానాలు, గుసగుసలు, తర్జనభర్జనలు... చివరకు "ఎవరికి ఏ కుర్చీ?" అన్న సస్పెన్స్‌కు సోమ వారం తెరపడింది. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా 3వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మల్ మమత, డిప్యూటీ మేయర్‌గా 11వ డివిజన్ కార్పొరేటర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పరిణామాలతో స్థానిక రాజకీయాల్లో "పంతం గెలిచిందా? లేక సమీకరణాలే పైచేయి సాధించాయా?" అన్న చర్చ మొదలైంది.

-మిగతా 2లో..



## నారాయణ పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా కొండా శ్వేతా సత్య యాదవ్ ఎన్నిక

ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నిక నిర్వహించిన ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్

3లో



## కొల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

-కొల్లాపూర్.మున్సిపల్ చైర్మన్ కిరీటం
-బీసీ మహిళ రెడ్డి జ్యోతి ఎన్నిక
-వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ఎస్.కె రహీమ్

4లో



# ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్న యెన్నం.!...

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 'కీలక పదవుల'పై ఆశలు పెట్టుకున్న మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యేకు కుడిభుజంలా వ్యవహరిస్తూ వచ్చిన నేతగా గుర్తింపు పొందారు. బీసీ మహిళకు మేయర్ పీఠం కేటాయించడంతో మేయర్ ఆశలు నెరవేరకపోయినా, కనీసం డిప్యూటీ మేయర్ పదవిని సాధించాలనే లక్ష్యంతో రాజకీయంగా చురుకైన అడుగులు వేశారు. టికెట్ల కేటాయింపులో తన వర్గానికి ప్రాధాన్యం కల్పించుకున్నారన్న చర్చల మధ్య 11వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఘుజగౌని సుభాష్ గౌడ్‌పై 234 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఒకవైపు మైనార్టీ వర్గాల నుంచి డిప్యూటీ మేయర్ పదవి తమకే ఇవ్వాలన్న డిమాండ్లు వినిపించినా, చివరకు "మారేపల్లి"కే ఆ పదవి దక్కింది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన రాజకీయ పట్టును చాటుకున్నారన్న వ్యాఖ్యలు బలంగానే వినిపిస్తున్నాయి. "పార్టీ పెద్దల మాట కంటే స్థానిక సమీకరణాలే ముఖ్యమయ్యాయా?" అన్న చలోక్తులు కూడా వినిపించాయి.

ఇక మేయర్ పీఠంపై కూడా గట్టి పోటీ నెలకొంది. మాజీ మున్సిపల్ చైర్మన్ అలుగొండ ప్రసన్న ఆనంద్ కుమార్ గౌడ్ వర్గం అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, క్యాంపు రాజకీయాలపై "పోలీసుల అరెస్టు" పుకార్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కొన్ని సంఘటనల నేపథ్యంలో నగరంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. అశోక్ టాకీస్ చౌరస్తా నుంచి గడియారం చౌరస్తా వరకు రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేసి, భారీ పోలీసు బందోబస్తు మధ్య కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్--డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.

60 డివిజన్లతో ఏర్పడిన మహబూబ్‌నగర్ కార్పొరేషన్ రాజకీయ సమీకరణాల్లో ముందస్తు ప్రణాళికలే కీలకమయ్యాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన గుమ్మల్ మమతను మేయర్‌గా ఎన్నుకోవడం ద్వారా సామాజిక సమతౌల్యం సాధించామన్న వాదనలు వినిపిస్తుండగా, "రాజకీయ లెక్కలే ముదిరాయా?" అన్న చర్చలు కూడా నగరంలో వినిపిస్తున్నాయి.

ఏదేమైనా... ఎట్టకేలకు కార్పొరేషన్ కుర్చీలకు తెరపడింది. ఇక మాటల మంటలు చల్లార్చి, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగడమే కొత్త బృందానికి అసలైన పరీక్షగా మారనుంది.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి




## -ఫిబ్రవరి 25 నుంచి మార్చి 16 వరకు 15 కేంద్రాల్లో పరీక్షలు
## -ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలి
## కలెక్టర్ సిక్తపట్నాయక్

**నారాయణపేట ఫిబ్రవరి 16:**

ఫిబ్రవరి 25 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను సమక్షంలో సంబంధిత జిల్లా అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాల్లో థియరీ పరీక్షలు జరుగనున్నాయని వెల్లడించారు.

ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. మొదటి సంవత్సరం నుంచి 4,409 మంది, రెండవ సంవత్సరం నుంచి 3,783 మంది విద్యార్థులు కలిపి మొత్తం 8,192 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం 15 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 15 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 15 మంది అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఒక సిట్టింగ్ స్క్వాడ్, ఇద్దరు కస్టడియన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయాలని, ఫ్లయింగ్ మరియు సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 16 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా నిలకడగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్లు వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పట్టణాలు, మండలాల్లో పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షల సమయంలో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం, ఏఎన్ఎం సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సులభంగా చేరుకునేలా ఆర్టీసీ అధికారులు తగిన బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతపై పోస్టల్ శాఖ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీను, డీఈసీ కన్వీనర్ సుదర్శన్ రావు, సభ్యులు శ్రీనివాసులు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో కల్వకుర్తి మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కల్వకుర్తి మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులలో కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో విజయం సాధించింది, బిజెపి 5 స్థానాల్లో, బిఆర్ఎస్ 3 స్థానాలలో గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ ఎనిమిదో వార్డులో గెలుపొందారు. స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల సంఖ్య 14 చేరింది. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కౌన్సిలర్లను, చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షాన్ వాజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గం ప్రజా సమస్యల లక్ష్యంగా, పార్టీలకతీతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నూతన మోటార్ ను ప్రారంభించిన ఉపసర్పంచ్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో 6, 7 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించింది తమ వార్డులో నీటి ఇబ్బందులు ఉన్నాయని కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు సోమవారం ఉప సర్పంచ్ నిజాముద్దీన్ అవార్డుల్లో పర్యటించారు సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే కొత్త బోర్ మోటార్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్తామన్నారు ఏ సమస్య ఉన్న మా దృష్టికి వచ్చిన వెంటనే వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కిషోర్, సికిందర్, విశ్వేశ్వర్, గ్రామపంచాయతీ సిబ్బంది కాలనీవాసులు ఉన్నారు.

## కన్నుల పండువగా కొనసాగిన రథోత్సవ వేడుకలు.

### శివ నామస్మరణతో పులకించిన నిడుగుర్తి.

ఊట్కూర్ : ఊట్కూర్ మండల పరిధిలోని నిడుగుర్తి గుట్టపై వెలసిన శ్రీ గౌరీ శంకర స్వామి జాతర వేడుకలు మహా శివరాత్రి పురస్కరించుకొని ఘనంగా కొనసాగుతున్నాయి. సర్పంచ్ రాములు, ఆలయ ధర్మకర్త గవినోళ్ల బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వీర రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జాతర వేడుకల్లో భాగంగా సోమవారం గౌరీ శంకర స్వామి శివుడి విగ్రహానికి మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆనవాయితీ ప్రకారం సాయంత్రం నిర్వహించిన శ్రీ గౌరీ శంకర స్వామి ఉత్సాహ విగ్రహాన్ని పండితుల వేద మంత్రోచరణ మధ్య రథోత్సవంపై ఉంచగా వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా రథోత్సవాన్ని అలంకరించి రథోత్సవ వేడుకలు కన్నుల పండువగా చేపట్టారు. శివనామ స్మరణం జపిస్తూ భక్తులు రథోత్సవాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. నిడుగుర్తి పరిసర ప్రాంతం శివనామ స్మరణతో పులకించింది. ప్రతి ఏడాది మహా శివరాత్రి పండగ వేడుకల్లో భాగంగా మూడు రోజుల పాటు జాతర వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. జాతరకు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటారు.

# నారాయణ పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా కొండా శ్వేతా సత్య యాదవ్ ఎన్నిక

## ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నిక నిర్వహించిన ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్











చైర్ పర్సన్ గా కొండా శ్వేతా సత్య యాదవ్ తో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్.నారాయణ పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిగా బీజేపీ నుంచి కొండా శ్వేతా సత్య యాదవ్ ను 5 వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రతిపాదించగా. 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ బల పరిచారు. కాంగ్రెస్ నుంచి 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్ . 20 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ శ్వేతను చైర్ పర్సన్ అభ్యర్థి గా ప్రతి పాదించగ, 18 వ కౌన్సిలర్ గొల్ల రవి తేజ్ బలపర్చారు.. అనంతరం జరిగిన ఓటింగ్ లో .. బీజేపీ చైర్ పర్సన్ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్ ను ఎంపీ డీకే అరుణ ఎక్స్ ఆఫీసీయో సభ్యురాలితో పాటు మిగతా 11 మంది బీజేపీ కౌన్సిలర్లతో పాటు పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ తో కలిపి మొత్తం 13 మంది చేతులెత్తి ఓటు వేశారు.కాంగ్రెస్ నుంచి ఎక్స్ ఆఫీసీయో సభ్యురాలు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మిగతా కాంగ్రెస్ కౌన్సిలరు 7 మంది, ఇద్దరు ఎం.ఐ.ఎం. ఒక ఏ.ఐ.ఎఫ్.బి. కౌన్సిలర్ తో కలిపి మొత్తం 11 మంది చేతులెత్తి ఓటు వేశారు.అనంతరం ఎన్నికల ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్ 13 మంది ఓట్లతో బీజేపీ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్ ను చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు.అనంతరం కాంగ్రెస్ నుంచి 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్ 11వ వార్డు కౌన్సిలర్ భాగ్యవతి నీ వైస్ చైర్మన్ గా ప్రతిపాదించగా, 18వ వార్డు కౌన్సిలర్ గొల్ల రవితేజ బలపర్చారు. అలాగే వైస్ చైర్మన్ అభ్యర్థిగా బీజేపీ నుంచి 6 వ వార్డు కౌన్సిలర్ మంజులను 1 వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ ప్రతిపాదించగా 5 వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర బల పరిచారు.అనంతరం జరిగిన ఓటింగ్ లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యురాలితో పాటు మిగతా 7 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఒక ఏ. ఐ. ఎఫ్.బి. అభ్యర్థి చేతులెత్తి ఓటు వేశారు. ఇద్దరు ఎం. ఐ. ఎం. కౌన్సిలర్లు తటస్థంగా ఉన్నారు.

బీజేపీ నుంచి ఎంపీ డీకే అరుణ తో పాటు మిగతా 11 మంది బీజేపీ కౌన్సిలర్లతో పాటు పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ మొత్తం 13 మంది చేతులెత్తి ఓటు వేశారు.అనంతరం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా బీజేపీ 6వ వార్డు కౌన్సిలర్ మంజుల కు వచ్చిన 13 ఓట్ల ఆధారంగా ఆమెను వైస్ చైర్మన్ గా ఎన్నికల ప్రత్యేక అధికారి రామ్ చందర్ ప్రకటించారు.

# గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ బి.శంకర్‌కు ఎం.ఆర్.పి.ఎస్ నాయకుల శుభాకాంక్షలు




**గద్వాల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఇటీవల జరిగిన గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన బి.శంకర్‌ను ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.గద్వాల పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల,పారిశుధ్యం,తాగునీటి సరఫరా,రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.బి. శంకర్ మాట్లాడుతూ,ప్రజల ఆశలు,ఆకాంక్షలను నెరవేర్చేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.పట్టణ అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్‌కు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు నూతన చైర్మన్లు ప్రమాణ స్వీకారం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి),ఫిబ్రవరి 16:**
జోగులాంబ గద్వాల జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో సోమవారం రోజున నూతనంగా ఎన్నికైన చైర్మన్లు,వైస్ చైర్మన్లు రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేశారు.గద్వాల మున్సిపాలిటీలో చైర్మన్‌గా తుమ్మల జయలక్ష్మి,వైస్ చైర్మన్‌గా గంజిపేట శంకర్ బాధ్యతలు స్వీకరించారు.అలంపూర్ మున్సిపాలిటీలో చైర్మన్‌గా పిండి జయరాముడు,వైస్ చైర్మన్‌గా ఎరుకలి విక్రమ్ ప్రమాణ స్వీకారం చేశారు.“”వడ్డేపల్లి మున్సిపాలిటీలో చైర్మన్‌గా మంజుల,వైస్ చైర్మన్‌గా సారంధ బాధ్యతలు చేపట్టారు.ఐజ మున్సిపాలిటీలో చైర్మన్‌గా సీఎం సురేష్,వైస్ చైర్మన్‌గా నర్సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్లు మాట్లాడుతూ,ప్రజలు తమపై ఉంచిన విశ్వాసంతోనే ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు.తమను గెలిపించి ఈ బాధ్యతలు అప్పగించిన ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే ఐదు సంవత్సరాల్లో అందరికీ అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని,మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని వారు పేర్కొన్నారు.

# స్వేరో వార్షిక క్యాలెండర్

**కొల్లాపూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి ఎల్లపోగు చింటూ ఆధ్వర్యంలో స్వేరో క్యాలెండర్ ఆవిష్కరణనియోజకవర్గంలో సోమవారం రోజు స్వేరో వార్షిక క్యాలెండర్‌ను కొల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఐ.బండారి సురేష్ చేతులు మీదగా క్యాలెండర్‌ను విడుదల చేశారు.స్వేరో ఆశయాలను ప్రతి ఇంటికీ ప్రతి గడపకు చేరవేయాలని స్వేరో సభ్యులకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారత విద్యా అభివృద్ధి సామాజిక న్యాయం కోసం స్వేరో ఉద్యమం నిరంతరం కృషి చేయాలని ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్వేరో అసెంబ్లీ ఇన్చార్జి ఎల్లపోగు చింటూ నాగర్ కర్నూల్ జిల్లా స్వేరో నాయకులు జ మోహన్ కుమారు దీ రమేష్ మబ్బు రాము స్వేరో సంస్థకు చెందిన అనేక నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఐజ మున్సిపాలిటీలో నూతన చైర్మన్ ప్రమాణస్వీకారం



ఐజ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16; మున్సిపాలిటీ లో ఉన్న 20 వార్డులకు గాను 13 వార్డు లు బీఆర్ఎస్ గెలిచి చైర్మన్ పీఠం ను కైవసం చేసుకున్నారు అందులో భాగంగా 13 వార్డు లో గెలిచిన సి యం సురేశ్ ఐజ మున్సిపాలిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు మరియు 8 వార్డు లో గెలిచిన యం నరసింహులు వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు వీరితో పాటు తిరుమలేశ్ ,రజాక్, జ్యోతి ,మహేశ్వరి,సరోజ, శివ,రామేశ్వరమ్మా,శారద సువర్ణ,యం కృష్ణ య్య ,పద్మ కె నరసమ్మ ,మరియు కాంగ్రెస్ నుండి గెలిచిన వార్డు సభ్యులు షేక్షవాలి ఆచారి ఫరా హీనన్,మది ద్లేటి,సులోచనమ్మ,రాధమ్మ,యుగంధర్,శాంతోసమ్మ, కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు



# మండల విద్యాధికారి పాఠశాల ఆకస్మిక తనిఖీ


**కొల్లాపూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**
మండలం పరిధి లో ఉన్న జ్. పి . హ్.ఎస్.మోడల్ స్కూల్ ను ఆకస్మికతనికి నిర్వహించారు అక్కడ చదువుతున్న పదవ తరగతి విద్యార్థులతో సెలబస్ గురించి అడిగి విద్యార్థులను ఉద్దేశించి మీరు ఏ విధంగా చదువుతూ ఉన్నారు అని విద్యార్థుల మాట్లాడారు. విద్యార్థులకు జరిగిన సిలబస్ సిలబస్ గురించి.ఎఫ్.ఏ1.ఎఫ్. ఏ 2.ఎఫ్. ఏ 3.ఎఫ్. ఏ 4.పరీక్ష యొక్క మార్కులు వచ్చే విధంగా విద్యార్థులు పదవ తరగతి పాస్ కావటం కొరకు ఒక ప్రణాళిక బద్దంగా చదువాలని వివరించారు. ఈ పాఠశాలలో 100% ఉత్తీర్ణత చెందాలని అలాగె ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించి వంట వారితో శుభ్రమైన నాణ్యమైన భోజనము వేడిగా అందించాలని ఉపాధ్యాయ బృందానికి వంట చేసే వారికి ఆదేశించారు అదే పాఠశాలకు సంబంధించిన విద్యార్థి సక్రమంగా రాని కారణాన్ని తెలుసుకొని వారి ఇంటి దగ్గరకు వెళ్లి వారి తల్లి అన్న అక్కతో మాట్లాడటం విద్యార్థికి చెప్పి పాఠశాలకు రప్పించాలని ఉపాధ్యాయులకు వివరించారు డ్రాపోర్టు ఉండకూడదు అని ఉపాధ్యాయులకు తెలియజేశారు. కార్యక్రమంలో. జ్. పి. హ్.ఎస్.మోడల్ స్కూల్ జిహెచ్ఎం వనజ ఉపాధ్యాయ బృందం ఉన్నారు



# మునిసిపాలిటీలో కాంగ్రెస్ పట్టు సాధించింది

-కొల్లాపూర్.మున్సిపల్ చైర్మన్ కిరీటం
-బీసీ మహిళ రెడ్డి జ్యోతి ఎన్నిక
-వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ఎస్.కె రహీమ్









**కొల్లాపూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సాధించింది ఆరో వార్డు కౌన్సిలర్ జ్యోతి రెడ్డి కొల్లాపూర్ మునిసిపల్ చైర్మన్గా గా.తొమ్మిదో వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె రహీం వైస్ చైర్మన్గా ఏకాగ్రహంగాఎన్నికయ్యారు.వీరి పేర్లను ఎనిమిదో వార్డు సభ్యుడు అన్వర్పాషా ప్రతిపాదించగా, మిగిలిన సభ్యులు మద్దతు పలికారు కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ గా అధికారం గా ప్రకటించిగా ఆర్డీవో సమక్షంలో ప్రమాణ స్వీకారంచేశారు.మున్సిపల్ ఎన్నికలు ముగిసిన సందర్భంగా ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 16న కొత్త మున్సిపల్ పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ కిరీటం బీసీ మహిళలకు అవకాశం ఇచ్చినందుకు కొల్లాపూర్ పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియపరిచారు.ఈ స్థానం బీసీలకు ఇవ్వాలని కొల్లాపూర్ పట్టణంలో కొల్లాపూర్ నియోజకవర్గం లో ఎక్కడ చూసినా బీసీ వాల్మీకి బోయ వాదం పైన డిమాండ్ పెరిగినది. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల మున్సిపల్ చైర్మన్ పదవులు ఇస్తున్నారు. మున్సిపాలిటీలలో కౌన్సిలర్ స్థానాలు బీసీలకు అత్యధికంగా కేటాయించినప్పటికీ చైర్మన్ పదవులు ఆ ప్రకారం గానే చైర్మన్ పదవులు వచ్చినవి.మున్సిపాలిటీలో 19 వార్డులో నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు వివిధ వార్డులలో గెలుపొందడం జరిగింది. అందులో కీలకంగా కాంగ్రెస్ పార్టీలో ఎంతో కాలం నుంచి పనిచేస్తున్న బీసీ మహిళ నాయకులు జ్యోతి రెడ్డి వాల్మీకి బోయలు వివరించారు.ప్రభుత్వం ఆలోచన విధానం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పెద్దలు చూచనల మేరకు మునిసిపల్ చైర్మన్ పదవులు బీసీ వర్గానికి చెందిన మహిళలకు ఇచ్చారు. పట్టణ ప్రజలకు మునిసిపల్ కొత్తగా ఎన్నికైన మునిసిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం.వైస్ చైర్మన్ మహమ్మద్ రహీమ్. మున్సిపల్ పట్టణ పరిధిలలో 19 వార్డులో ఉన్న ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు.

# సీఎం కప్‌లో మండల క్రీడాకారుడు ఘనవిజయం






**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రానికి చెందిన మధుగని శశింద్ర సీఎం కప్పు స్పోర్ట్స్ కాంపిటీషన్లో సత్తా చాటుతూ ఘనవిజయం సాధించారు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అథ్లెటిక్స్ షాట్ పుట్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించగా రెజ్లింగ్ 70 కేజీల విభాగంలో ప్రథమ స్థానం కైవాసం చేసుకుని గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు ఈ విజయాలతో శశింద్ర రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు తక్కువ కాలంలోనే క్రీడలో విశేష ప్రతిభ కనబరుస్తూ జిల్లాకు పేరు తీసుకొచ్చిన శశింద్ర విజయం పై గ్రామస్తులలో హర్షం వ్యక్తం అయింది క్రమశిక్షణ కఠోర సాధన పట్టుదలే తన విజయానికి కారణమని శశింద్ర తెలిపారు భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీలోనూ మెరుగైన ప్రదర్శన చేయడమే లక్ష్యం అని తెలిపారు ఈ సందర్భంగా వారిని గ్రామ సిపిఎం పార్టీ పక్షాన ఘనంగా అభినందించారు క్రీడల్లో యువత ముందుకు రావాలని ప్రభుత్వ క్రీడ పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తెలుస్తాయని నాయకులు పేర్కొన్నారు శశింద్ర మరిన్ని పథకాలు సాధించి గ్రామానికి మరింత కీర్తి తీసుకురావాలని అక్షాంసించారు

# కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటాం

## బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్

**కల్వకుర్తి ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి )**

కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికలలో ఐదు సీట్లు గెలిపించిన పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని బిజెపి కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబి దేవ్ అన్నారు. బిజెపి తరఫున విజయం సాధించిన ఐదుగురు కౌన్సిలర్లను సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ లు గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి,బోడ నరసింహ,వరికుప్పల శ్రీరాములు, ఎనుగొండ రామకృష్ణ,కేతావత్ రేణుకలు మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన కల్వకుర్తి పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని,వార్డు అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని బిజెపి పార్టీ ఉన్నతికి కృషి చేస్తామని తెలియజేశారు.

సన్మానం అనంతరం బిజెపి కౌన్సిలర్ లు పార్టీ శ్రేణులతో కలిసి భారీర్యాలీగా కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయానికి తరలివెళ్లి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెన్నం శేఖర్ రెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండల రామచంద్రారెడ్డి, సూర్య కృష్ణ గౌడ్,మోహన్ రెడ్డి,నరెడ్ల శేఖర్ రెడ్డి,గుండోజు గంగాధర్, పాలకూర రవిగౌడ్, సురేందర్ గౌడ్, జూలూరు బాలస్వామి, దన్నోజు నరేష్ చారి,నాప శివ, నాయకులు కార్యర్తలు తదితరులు పాల్గొన్నార



# వైభవంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు





**జడ్చర్ల, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి**

జడ్చర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మహా భోగ్ భండారో, భారీ ర్యాలీ, మహా అన్నదానం కార్యక్రమాలతో పట్టణం అంతా భక్తి, ఉత్సాహ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు లక్ష్మా రెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిని చైతన్యపరిచి మార్గదర్శనం చేసిన మహనీయుడని కొనియాడారు. బంజారా సమాజ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 1000 గజాల స్థలంలో సేవాలాల్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే జడ్చర్ల నడిబొడ్డున మహనీయుల విగ్రహాలతో పాటు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేలా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

ఈ మహోత్సవాలను విజయవంతం చేసినందుకు బంజారా సమాజానికి, కమిటీ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ ఇంచార్జీ వద్యావత్ రమేష్ నాయక్, అధ్యక్షులు కాట్రావత్ గాంగ్య నాయక్, గౌరవ అధ్యక్షులు గోపాల్ నాయక్, లక్ష్మీ శంకర్ నాయక్, కౌన్సిలర్ చైతన్య చౌహాన్, కన్వీనర్ లోకేష్ నాయక్, ఏఎంసీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మాజీ సంగీత నాటక మండలి చైర్మన్ శివ కుమార్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, గిరిజన సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, డిప్యూటీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడెం శివాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**-శివనామ స్మరణతో మారుమోగిన గూడెం**

**-కుటుంబ సమేతంగా శివుని సన్నిధిలో గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి-జయశ్రీ**







**చిన్నంబావి ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని గూడెం గ్రామంలోని శివాలయంలో శివనామ స్మరణతో మార్మోగింది ఆదివారం రాత్రి కావడంతో సోమవారం తెల్లవారుజామున 6:00 గంటలకు భక్తులంతా ఉదయాన్నే స్నానమాచరించి దేవాలయాన్ని దర్శించుకోవడంతో శివాలయం ప్రాణంగామంతా భక్తులతో కిక్కిరిసిపోయింది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులంతా ఉపవాస దీక్ష లతో, ఆ పార్వతీ - పరమేశ్వరులకు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జయశ్రీ-కొత్త వెంకట్ రెడ్డి రొడ్డా చిన్న కురుమయ్య చిట్టెమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరై దంపతులు తలంబ్రాలు వేసుకున్నారు పార్వతీ, పరమేశ్వరులకు హోమాన్ని నిర్వహించి భాజా భజంత్రీలతో గ్రామంలోని ఊరేగింపుగా .. పుస్తెలు మెట్టెలు పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు దేవాదాయ అర్చకులు పరమేశ్వరులను ఆది దంపతులశీటారన్నారు. వీరి కళ్యాణం శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించారు జగత్ కల్యాణానికి నాంది అయింది కాబట్టే శివరాత్రి విశ్వానికంతటికి పర్వదినం అయిందన్నారు అంతేకాదు తమలో ఎవరు గొప్ప అనే విషయంలో బ్రహ్మ విష్ణువులకు మధ్య వాగ్దానం జరిగినప్పుడు పరమేశ్వరుడు తేజోలింగముగా ఉద్భవించి వారి జ్ఞానో ప్రదేశం చేసినది కూడా ఈ శివరాత్రి నాడే అందుకే మాఘ బహుశా చతుర్ధశి తిథి నాడు అర్ధరాత్రి సమయంలో లింగోద్భవ కాలంగా భావించి శివ రాధనాలు. శివార్చనలు చేయడం ద్వారా మనకు శివపార్వతుల అనుగ్రహం కలుగుతుందన్నారు ఈ సందర్భంగా గూడెం గ్రామ ప్రజలకు సర్పంచ్ దంపతులు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు పార్వతి పరమేశుల అనుగ్రహంతో గ్రామ ప్రజలశీత.. సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో పిల్లాపాపలతో కలిసి మెలిసి సుఖంగా జీవించాలని వారు ఆకాంక్షించారు గూడెం గ్రామం సుభిక్షంగా ఉండాలని అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్లేలా ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు తీసుకొచ్చేలా తమకు శక్తిని ప్రసాదించామని వేడుకున్నారు అన్నదాన దాత రోడ్డ వెంకటస్వామి కుమారుడు రొడ్డ చిన్న కురుమయ్య చిట్టెమ్మ భక్తులకు అన్నదానం కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగోటం ఉపసర్పంచ్ బాలస్వామి, తూముకుంట శాంతయ్య, రాఘవేంద్ర శెట్టి, జి పెద్ద సత్యనారాయణ, పి బాలకృష్ణ, కొత్త రవీందర్ రెడ్డి, బిచ్చన్న, పి శ్రీనివాసులు, క్యాతుర్ రాముడు, డి వెంకటేశ్వరరావు, బీచుపల్లి బాలీశ్వరయ్య, మద్దూరి శ్రీనివాసులు మంగలి నాగరాజు, డాక్టర్ లక్ష్మీజి, డి,శివుడు డి,విష్ణువర్ధన్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకమైన పాలన అందిస్తాం







**మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**

**చైర్మన్ గా బృంగి రత్నమాల,వైస్ చైర్మన్ గా షాన్వాస్ ఖాన్**

**కల్వకుర్తి ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల్లో ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో దిగిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన వార్డు ప్రజల, పట్టణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన పాలన కొనసాగిస్తానని మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందుగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ఆర్డిఓ జనార్దన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం చైర్మన్ అభ్యర్థి రత్నమాలను, 21 వార్డ్ కౌన్సిలర్ మబ్బు రామరాజు ప్రతిపాదించగా 10 వార్డు కౌన్సిలర్ ఎజాజ్ బలపరిచారు దీంతో చైర్ పర్సన్ గా రత్నమాల ఎన్నికైనట్లు లాంఛనంగా ఎన్నికల అధికారి జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. వైస్ చైర్మన్ రేసులో 17వ కౌన్సిలర్ షాన్వాస్ కాను బరిలో నిల్వగా 15వ వార్డు కౌన్సిలర్ అస్మిత చంద్రకాంత్ రెడ్డి ప్రతిపాదించగా 22వ వార్డు కౌన్సిలర్ రాజేష్ కుమార్ బలపరచడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవిలు ఎంతో బాధ్యతాయుతమైన పదవిని ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణ ప్రజలు ఆశించిన రీతిలో పాలన కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అవినీతి రహిత, ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తానని తెలిపారు. రాజకీయాలకతీతంగా పట్టణంలోని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.




# పెద్దాపూర్‌లో ఘనంగా కొనసాగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలు





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో గల శ్రీ ఆంజనేయ రాజరాజేశ్వరి దేవాలయంలో శివరాత్రివేడుకలు ఘనంగా గత రెండురోజులుగాఘనంగా నిర్వహిస్తున్నారు.వేడుకలలోభాగంగా సోమవారం గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శివపార్వతులశోభయాత్ర,ఎద్దుల బండ్ల ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఏటా అనవాయితీగా నిర్వహించే ఈవేడుకలలో గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం స్వామి వారికి అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్నదాన వితరణ చేశారు.అత్యాత్మిక కార్యక్రమాలు,శివనామ స్మరణతో గ్రామంలో అత్యాత్మిక వాతావరణం నెలకొంది.

## అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

**తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు**



**కృష్ణ(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16**

మండల గురుజాల్ గ్రామం నుండి ఆలంపల్లి కల్వల్ వరకు 35 ట్రిప్ లు ఇసుకకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అదనంగా ఆలంపల్లి ఇసుకను డంప్ చేసి అక్కడి నుండి కర్ణాటక కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను వెంటనే అడ్డుకోవాలని కోరుతూ సోమవారం కృష్ణ మండల కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. అలాగే రాత్రి సమయంలో నంబర్ ప్లేట్ లేకుండా విచ్చలవిడిగా ఇసుక తరలిస్తున్న లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశాము.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ , అశ్విని మహేష్, (సర్పంచ్ హిందూపూర్), శివప్ప, ఆంజనేయులు, భీమ్, అనిల్ కుమార్ ఆలంపల్లి, సంతోష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.అక్రమ ఇసుక రవాణాపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## ముస్లింల అభివృద్ధికి అండగా అండగా ఉంటా

**- షాది ఖానాకు మూడు కోట్ల నిధులు మంజూరు**

**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కూచిపూడి రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీల చిరకాల స్వప్నమైన షాదిఖాన నిర్మాణానికి ప్రభుత్వం మూడు కోట్ల నిధులు మంజూరు చేసిందని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. ముస్లిం సోదరుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు విడుదల చేసిందని అన్నారు గుర్తించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధిత శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు